

గణ సంబరం

- జిల్లా కేంద్రంలో రిపబ్లిక్ డే వేడుకలు
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

గణతంత్ర సంబరాలతో జిల్లా మురిసింది. సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ శాఖల శకటాలు, స్టాల్స్, విద్యార్థుల నృత్యప్రదర్శనలతో విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండ్ కళకళలాడింది. శుక్రవారం ఉదయం పోలీసు వందనంతో కార్యక్రమం ప్రారంభమైంది. కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన అబ్బుర పరచింది. డాగ్ షో అలరించింది. ఉత్తమ సేవలందించిన 74 ప్రభుత్వ శాఖలకు చెందిన 384 మంది అధికారులు, సిబ్బందికి అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పలు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటైన స్టాల్స్‌ను సందర్శించి లబ్ధిదారులకు చెక్కులు, ఆటో, ఉపకరణాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయాధికారి బి.సాయికల్యాణ చక్రవర్తి, ఎస్పీ దీపిక, జేసీ మయూర్ అశోక్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



బెలూన్లు ఎగరేస్తున్న కలెక్టర్, జిల్లా న్యాయాధికారి

సమష్టి సహకారంతో.. జిల్లా అభివృద్ధికి బాటలు వేద్దాం

- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ నాగలక్ష్మి



(విజయనగరం- ఆంధ్రజ్యోతి)

సమష్టి సహకారంతో జిల్లా అభివృద్ధికి బాటలు వేద్దామని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పిలుపునిచ్చారు. పోలీస్ పరేడ్ గౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ఆమె ప్రసంగించారు. ఎందరో మహనుభావుల త్యాగం, పోరాటం కారణంగా స్వాతంత్ర్యం లభించిందన్నారు. జిల్లా ఆవిర్భావం తరువాత అనేక రంగాల్లో అభివృద్ధి చెందినట్లు వివరించారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వివిధ శాఖల అధికారుల సహకారం ద్వారా మరింత అభివృద్ధిని సాధిద్దామని పిలుపునిచ్చారు. జిల్లా మీదుగా జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలో వైద్య కళాశాల, గిరిజన విశ్వ విద్యాలయం, ఫిషింగ్ జట్టీ, వివిధ ప్రభుత్వ భవన నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. చిరుధాన్యాల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తున్నామన్నారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మత్స్య భరోసా, విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టామన్నారు. సొంత ఇంటి కళ నెరవేర్చేందుకు జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నామన్నారు. ఆసరా, చేయూత, సున్నావడ్డీ పథకాల ద్వారా జీవన ప్రమాణాలు పెంపొందిస్తున్నామ న్నారు. రక్షిత మంచినీటిని అందించేందుకు వీలుగా జాతీయ జలజీవన్‌మిషన్ ద్వారా 2.98 లక్షల కొళాయి కనెక్షన్లు అందించామన్నారు. దీనికోసం ఇప్పటి వరకు రూ.978 కోట్లు ఖర్చు చేశామన్నారు. పరిశ్రమల కోసం ఎస్.కోట మండ లంలో 985.7 ఎకరాల ప్రభుత్వ భూమిని అందించినట్లు వివరించారు. ఇలా జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



జెండా వందనం చేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక, పక్కనే జేసీ అశోక్



పోలీసు జాగిలం ప్రదర్శన







ద్వితీయ బహుమతి పొందిన విజయనగరం ఫోర్ట్‌సిటీ స్కూల్ విద్యార్థులు



మొదటి బహుమతి సాధించిన జామి కేజీబీవీ విద్యార్థినుల ప్రదర్శన



ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన



పోలీసుల పరేడ్

మొదలైన అధికారుల బదిలీలు



- మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు స్థానం చలనం
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం
- ఇప్పటికే బదిలీ అయిన పోలీసు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది
- త్వరలో తహసీల్దార్లకు కూడా..

కలెక్టరేట్, జనవరి 26: ఎన్నికల నేపథ్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అధికారులను ప్రభుత్వం బదిలీ చేస్తోంది. ఇప్పటికే పోలీసు, ఎక్సైజ్ శాఖ సిబ్బందిని బదిలీ చేసింది. తాజాగా జిల్లాలోని పని చేస్తున్న మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను వేరే జిల్లాలకు స్థాన చలనం చేస్తూ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో 21 మంది మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు స్థానం చలనం జరిగింది. నలుగురిని విశాఖకు, 17 మందిని శ్రీకాకుళం జిల్లాకు బదిలీ చేశారు. అదే విధంగా విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడును తన మాతృ సంస్థ అయిన కో-ఆపరేటివ్‌కు, రాజాం మునిసిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావును గుడివాడ సహాయ కమిషనర్‌గా, బొబ్బిలి మునిసిపల్ కమిషనరు సత్తారు శ్రీనివాసరావుకు విశాఖ గ్రేటర్ మునిసిపాలిటీ డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ అయింది. జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా పని చేస్తున్న అధికారుల వివరాలతో పాటు, సొంత జిల్లాకు చెందిన అధికారులు వివరాలను ప్రభుత్వానికి జిల్లా యంత్రాంగం అందజేసిన సంగతి తెలిసిందే. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లాలో మూడేళ్లుగా పైబడి పని చేస్తుండడంతో ఆయన తప్పకుండా బదిలీ కానున్నారని కలెక్టరేట్ వర్గాలు చెబుతున్నాయి. జిల్లాలో భూసేకరణ యూనిట్ 1 డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్న సుదర్శన దొరది విజయనగరం సొంత జిల్లా కావడంతో ఆయన సైతం బదిలీ కానున్నారు. అలాగే మరికొందరు జిల్లా అధికారులు కూడా బదిలీ కానున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలాఉంటే జిల్లాలోని గంట్యాడ, ఎస్.కోట, నెల్లిమర్ల, బొండపల్లి తహసీల్దార్లతో పాటు కలెక్టరేట్‌లో ఒక సెక్షన్ సూపరింటెండెంట్ తప్పా మిగిలిన వారంతా వేరే జిల్లాలకు బదిలీ కానున్నారు. అయితే వీరిని కొత్త జిల్లాల ప్రకారమా లేక పాత జిల్లాల ప్రకారం బదిలీ చేయాలనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే రెండు విధాలుగా జాబితాలు సిద్ధం చేసినట్లు రెవెన్యూ అధికారులు చర్చించుకుంటున్నారు.

నూతన కమిషనర్ల నియామకం

రింగురోడు/రాజాంరూరల్/బొబ్బిలి: విజయనగరం నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా ఎం.మల్లయ్యనాయుడును నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన ప్రస్తుతం గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో జోనల్ కమిషనర్‌గా పని చేస్తున్నారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు తన మాతృ సంస్థ అయిన కో-ఆపరేటివ్‌కు వెళ్లారు. అలాగే అసిస్టెంట్ కమిషనర్‌గా ఉన్న పీవీవీడీ ప్రసాదరావును విశాఖ మునిసిపల్ కార్పొరేషన్‌కు జోనల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఈయన స్థానంలో ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ తిరుమలరావును అసిస్టెంట్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ● రాజాం మునిసిపల్ కమిషనర్‌గా పార్వతీపురం కమిషనర్ జె.రామచినఅప్పలనాయుడుని నియమించారు. ఇక్కడి కమిషనర్ డీటీవీ కృష్ణారావుకు గుడివాడకు బదిలీ అయింది. ● బొబ్బిలి మునిసిపల్ కమి షనరు సత్తారు శ్రీనివాసరావుకు విశాఖ గ్రేటర్ మునిసిపాలిటీ డిప్యూటీ కమిషనరుగా బదిలీ అయింది. ఆయన స్థానంలో విశాఖలో డిప్యూటీ ప్రాజెక్టు అధికారిగా పనిచేస్తున్న ఎల్. రామలక్ష్మి రానున్నారు. బొబ్బిలి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (బుడా) ఏవోగా గ్రేడ్-3 కమిషనరు సీహెచ్ సత్యనారాయణను నియమించారు. ఆయన పోస్టింగ్ కోసం ఎదురుచూస్తుండగా బుడా ఏవోగా నియమిస్తూ ఉత్తర్వులుజారీ చేశారు. బుడాలో ఇంతవరకు ఏవోగా దేవకుమార్ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నారు.

మరుగుదొడ్డిలో వృద్ధురాలి మృతదేహం

- ఆభరణాల కోసం హత్య చేసినట్లు అనుమానాలు

భోగాపురం, జనవరి 26: ఓ వృద్ధురాలు తన ఇంటి మరుగుదొడ్డిలో విగత జీవిగా పడి ఉండడం సంచలనం సృష్టించింది. మహారాజపేట గ్రామంలోని ఆ వృద్ధురాలిని హత్య చేసి ఆమె నుంచి సుమారు 20 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించి నట్లు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు... రాజాపులోవ పంచాయతీ మహరాజపేట గ్రామంలో ముద్దాడ అప్పయ్యమ్మ(76) భర్త, కుమారుడు గతంలో మృతి చెందగా కుమార్తె నల్ల గంగమ్మ విశాఖలో ఉంటోంది. ఆమె మనవరాలు జ్యోతి రాజాపులోవలో నివాస ముంటున్నారు. అప్పయ్యమ్మకు చెందిన ఇంట్లో అదనంగా కొన్ని గదులు ఉండగా వాటిని కొంతమందికి అద్దెకిచ్చింది. ఆమె నిరంతం బంగారు ఆభరణాలు ధరించి ఉండేది. ఎప్పటిలాగానే బుధవారం అందరితో మాట్లాడి తన ఇంట్లోకి వెళ్లిపో యింది. గురువారం సాయంత్రమైనా అప్పయ్యమ్మ కనిపించకపోవడంతో చుట్టు పక్కలవారు ఆమె ఇంట్లోకి వెళ్లి చూశారు. అప్పయ్యమ్మ మరుగుదొడ్డిలో పడి మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. దీంతో రాజాపులోవలో ఉన్న మృతురాలి మనవరాలు జ్యోతికి సమాచారం అందించారు. ఆమె అక్కడికి చేరుకొని.. అప్పయ్యమ్మ మృతి చెందినట్టు.. ఆమె మృతదేహంపై బంగారు గాజులు, పుస్తెల తాడు, సుమారు 20 తులాల బంగారు ఆభరణాలు కూడా లేనట్లు గుర్తించారు. విషయం తెలుసుకొన్న మృతురాలి కుమార్తె నల్ల గంగమ్మ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో సీఐ వెంకటేశ్వరరావు, ఎస్‌ఐ సూర్యకుమారి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని, పరిసరాలను పరిశీలించి అనుమానాస్పద మృతిగా నిర్ధారించుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై సీఐ వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ స్థానికుల సమాచారం మేరకు వృద్ధురాలు ముద్దాడ అప్పయ్యమ్మ తన ఇంటి మరుగుదొడ్డి లో మృతి చెంది ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. ఆమె దగ్గర బంగారు ఆభరణాలు ఉండేవని చెబుతున్నారని అన్నారు. ఆమెను హత్య చేసి ఉంటారా? లేదా ప్రమాదవశాత్తూ మృతి చెందిందా అన్నది పోస్టుమార్టం నివేదికలో తేలుతుందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



అప్పయ్యమ్మ (ఫైల్)

వారి చూపు టీడీపీ వైపు

- భారీగా చేరికలు ● విజయనగరం నియోజకవర్గంలో వైసీపీకి ఎదురుగాలి
- అధికార పార్టీ నేతల ఉక్కిరిబిక్కిరి



అశోక్, అదితి గజపతిరాజు సమక్షంలో టీడీపీలో చేరిన గదులు వెంకటరావు, బీసీ నేతలు (ఫైల్)

విజయనగరం (ఆంధ్రజ్యోతి)

శాశ్వత సంక్షేమ పథకాలు.. అభివృద్ధి లేదని భావిస్తున్న బీసీ వర్గాలు ప్రభుత్వంపై తీవ్ర నిరాశతో ఉన్నాయి. అసలే కోపంతో ఉన్న ఆ వర్గాల వద్దకు ఇటీవల సామాజిక సాధికార యాత్ర పేరుతో అధికార పార్టీ నేతలు రావడం.. రహదారులను దిగ్బంధించి సభలు ఏర్పాటు చేయడం.. ఏవేవో చేశామని ప్రసంగాలు ఇవ్వడంతో తగిన సమాధానం చెప్పాలని భావిస్తున్నారు. సామాజిక సాధికార యాత్ర సభలు కూడా వెలవెలబోవడం చూశాం. ప్రారంభించిన కొద్దిసేపటికే జనం తిరుగుముఖం పట్టారు. మరోవైపు సుమారు 50కిపైగా బీసీ కులాల కార్పొరేషన్‌లు స్థాపించినా ఉపయోగం లేకపోవడాన్ని సాధారణ ప్రజలు సైతం గుర్తించారు. ఈ ఐదేళ్లలో వెనుకబడిన సామాజిక వర్గాలకు ఎటువంటి మేలు కలగపోవడంతో బీసీల్లో వైసీపీ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత వచ్చింది. విజయనగరం నియోజకవర్గంలో బీసీల చూపు టీడీపీ వైపు మళ్లింది. కొద్దిరోజులుగా వారంతా టీడీపీ బాట పడుతున్నారు. నాయకుల వెంట అనుచరులు కూడా వస్తున్నారు.

విజయనగరం నియోజకవర్గంలో బీసీలు సంఖ్య అధికం. అభ్యర్థి విజయాన్ని నిర్ణయించేది కూడా బీసీలే. నగరపాలక సంస్థ మేయర్‌గా కూడా బీసీ వర్గానికి చెందిన వెంపడాపు విజయలక్ష్మీ ఉన్నారు. కానీ నామమాత్రంగా మిగిలిపోయారు. పదవి అయితే దక్కింది కానీ పెత్తనం లేదు. ఈ అభిప్రాయం నగరవాసుల్లో బలంగా నాటుకుపోయింది. కొన్ని వార్డుల్లో చాలా వరకు బీసీలే ఉన్నారు. ఇక విజయనగరం మండలం విషయానికి వస్తే జడ్పీటీసీ కెల్ల శ్రీను, ఎంపీపీగా మామిడి అప్పలనాయుడు ఉన్నారు. జడ్పీటీసీ అంత క్రియాశీలకంగా వుండడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇక ఎంపీపీ స్థానిక ఎమ్మెల్యేతో బయటకు సఖ్యతగా కనిపిస్తున్నా లోలోపల విభేదిస్తున్నట్లు సమాచారం. సారికలో తన కళ్లఎదుటే పేదలు కట్టుకున్న ఇళ్ల పునాదులను అధికారులు లేపేశారు. ఈ విషయంలో ఎమ్మెల్యే సహకరించలేదన్న ఆవేదన ఎంపీపీలో ఉందంటున్నారు. మరో నేత అవనాపు విజయ్ జిల్లా వైసీపీ యువజన శాఖలో ఉన్నారు. పేరుకే పదవి. పార్టీలో కనీస గౌరవం దక్కటంలేదని ఆయన అభిమానులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే జనవరి 1వ తేదీన కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారన్నది పరిశీలకుల అభిప్రాయంగా ఉంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన విజయ్ నగరంలో కనీసం 5 నుంచి 6 వార్డుల్లో ప్రభావం చూపగలరు. ఈయన తండ్రి అవనాపు సూరిబాబు గతంలో మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేశారు. విజయ్ త్వరలోనే టీడీపీలో చేరవచ్చునని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మరో బలమైన బీసీ నేత గదుల వెంకటరావు ఈ మధ్యే అశోక్‌గజపతిరాజు సమక్షంలో అనుచరులతో టీడీపీలో చేరారు. విజయనగరం మండలంలోని యాదవ సామాజిక వర్గానికి చెందిన ఈగల సత్తిబాబు తన అనుచరులతో కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో మరిన్ని చేరికలు ఉంటాయని సమాచారం. వైసీపీలో కీలకంగా వున్న చాలా మంది ఫిబ్రవరి తొలి వారంలో పసుపు కండువా వేసుకునేందుకు సిద్ధమౌతున్నారు.

● టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలంతా బలంగా నమ్ముతున్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

● వాడవాడలా వేడుకలు.. సాంస్కృతిక కార్యక్రమాలు
● జాతీయ జెండాలను ఆవిష్కరించిన అధికారులు

గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

(ఆంధ్రజ్యోతి బృందం)

విజయనగరం జిల్లాలో..


విజయనగరం: జెండా ఆవిష్కరణలో జేసీ మయూర్ అశోక్


విజయనగరం: ఏఆర్ కార్యాలయంలో ఎస్పీ దీపిక


రేగిడి: దేవుదల కేజీబీవీలో


వంగర: తహసీల్దార్ కార్యాలయంలో..


సంతకవిటి మండలం సిరిపురంలో..


తెర్లాం: తహసీల్దార్ కార్యాలయం వద్ద..


ఎస్‌కోట తహసీల్దార్ కార్యాలయంలో..


జామి తహసీల్దార్ కార్యాలయంలో..


గజపతినగరం: కోర్టు ఆవరణలో..


విజయనగరం: ఆర్టీవో కార్యాలయంలో..


దత్తిరాజేరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద..


రామభద్రపురం: తహసీల్దార్ కార్యాలయం వద్ద..


బొబ్బిలి కోర్టులో..


రాజాం: పురపాలక సంఘం కార్యాలయంలో..


చీపురుపల్లి: ఎంపీడీవో కార్యాలయం వద్ద అలంకరించిన జాతీయ జెండా


మెరకముడిదాంలో..


రాజాం రూరల్: కోర్టు ఆవరణలో..


కొత్తవలస: కోర్టు ఆవరణలో ..


బాడంగిలో..

ఆకట్టుకున్న ప్రదర్శనలు..

విజయనగరం (ఆంధ్రజ్యోతి)జనవరి 26: గణతంత్ర వేడుకల్లో భాగంగా జామి కేజీబీవీ విద్యార్థినులు 'ఇదే మన భారతం' అంటూ చేసిన నృత్య ప్రదర్శన అలరించింది. ఈ బృందం ప్రథమ బహుమతి పొందింది. విజయనగరం ఫోర్ట్‌సిటీ స్కూల్ విద్యార్థుల ప్రదర్శించిన 'వందేమాతరం' నృత్య ప్రదర్శన ద్వితీయ స్థానం, అంబేడ్కర్ బాలయోగి గురుకులాలు చీపురుపల్లి, కొత్తవలస, నెల్లిమర్ల విద్యార్థులు ప్రదర్శించిన 'ఒక యజ్ఞం సమిధిగా మన జీవనం' నృత్య ప్రదర్శన తృతీయ స్థానం సాధించాయి. డెంకాడ ఏపీ మోడల్‌స్కూల్ విద్యార్థుల 'దిస్ పే మరమత్ లెహర' ప్రదర్శనకు ప్రత్యేక బహుమతి లభించింది. ● అభివృద్ధిని ప్రతిబింబేంచేలా పలు శాఖలు శకటాలు ప్రదర్శించాయి. ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శించిన శకటం ఆకట్టుకుంది. వ్యవసాయ, డీఆర్‌డీఏ, డ్వామా, ఆరోగ్య, ఆర్‌డబ్ల్యూఎస్, గృహనిర్మాణ, ఐసీడీఎస్, అగ్నిమాపక, పంచాయతీరాజ్, పోలీసు, రెవెన్యూ, విద్యా శాఖలు తమ శకటాలను ప్రదర్శించాయి. డీఆర్‌డీఏ శకటానికి ప్రథమ, ఆర్‌డబ్ల్యూఎస్‌కు ద్వితీయ, విద్యాశాఖ శకటానికి తృతీయ బహుమతులు లభించాయి. ● పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ డాగ్స్ వాషా, రుబీ, లవ్లీ, షాజహన్, భరత్, కిశోర్ చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నేరాలను పసిగట్టడమే కాకుండా పెద్దలకు గౌరవందనాలు ఇవ్వడంలో ప్రత్యేక పాత్ర పోషించాయి. ముఖ్యఅతిధులకు సెల్యూట్ చేసి పుష్పగుచ్ఛాలు అందించాయి.


విజయనగరం: జిల్లా పరిషత్ ప్రాంగణంలో..

పార్వతీపురం జిల్లాలో..


కురుపాం:జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్


సీతంపేట: ఐటీడీఏలో..


జియ్యమ్మవలస: చినమేరంగి పోలీస్‌స్టేషన్‌లో


గరుగుబిల్లి: డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన కళాశాలలో


పార్వతీపురం: అంబేడ్కర్, గాంధీ చిత్రపటానికి నివాళులు


భామిని: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్


పార్వతీపురంలో ఎస్పీ ఆధ్వర్యంలో..


జెండా వందనంలో మున్సిపల్ కమిషనర్


పాలకొండ: ఆర్డీవో ఆధ్వర్యంలో..


జెండా ఆవిష్కరిస్తున్న జేసీ గోవిందరావు


పాచిపెంటలో..


గుమ్మలక్ష్మీపురంలో..


వందనం చేస్తున్న పార్వతీపురం ఐటీడీఏ పీవో


సాలూరులో..


కురుపాం కోర్టులో.

అభద్రతలో జగన్


మాట్లాడుతున్న బంగార్రాజు, పతివాడ

పూసపాటిరేగ: అభద్రతలో జగన్మోహన్‌రెడ్డి ఉన్నాడని టీడీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు వ్యక్తం చేశారు. శుక్రవారం చల్లవానితోట గ్రామంలో మాజీ మంత్రి పతివాడ స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ '2021లో నా వెంట్రుక పీకలేరు అని, 2022లో నన్నే నమ్మండి అని, 2023లో మిమ్మల్నే నమ్ముకున్నానని, నేడు హ్యాపీగా దిగిపోతానని అనటం ఆయన అభద్రతకు తార్కాణం' అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే దిగిపోవటానికి ఎంతమాత్రం ఆలోచించనని జగన్‌రెడ్డి అన్న మాటలను గుర్తుకు తెచ్చారు. నాణ్యమైన విద్యలో 2018 నాటికి మన రాష్ట్రం 3వ స్థానంలో ఉంటే నేడు 19వ స్థానానికి పడిపోయిందన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి పతివాడతో పాటు జిల్లా మాజీ లీగల్‌సెల్ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు ఓటమి భయం

బొబ్బిలి: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఓటమి భయంతో చేస్తున్న వ్యాఖ్యలను పరిశీలిస్తే ఎంత హీన స్థితిలో ఉన్నాడో అర్థమవుతోందని బొబ్బిలి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బేబీనాయన అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజాగ్రహం పెల్లుబుకుతోందని గ్రహించిన జగన్ తానే తప్పుకుంటానని ప్రకటించార న్నారు. అలా చెప్పకపోతే ప్రజలే తరిమి కొడతారని ఆయనకు స్పష్టంగా అర్థమైందన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా సింహాచలం

పార్వతీపురంటౌన్: పార్వతీపురం మున్సిపాల్టీ కమిషనర్‌గా పి.సింహాచలం బాధ్యతలు చేపట్టనున్నారు. శుక్రవారం సాయంత్రం పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడును రాజాం మున్సిపాల్టీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం మున్సిపల్ కమిషనర్‌గా సింహాచలం బాధ్యతలు చేపట్టనున్నట్లు అధికార వర్గాల భోగట్టా.

విద్యా సామగ్రి పంపిణీ

కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి జడ్పీహైస్కూల్‌లో 3 నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు శారదా కర్మాగార యాజమాన్యం విద్యా సామగ్రిని శుక్రవారం అందచేశారు. 3 వతరగతి విద్యార్థులకు ఎల్‌ఈ.డీ స్లేట్స్ 4వ తరగతి నుంచి 8 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కలర్ డ్రాయింగ్ కిట్స్, 9, 10 తరగతి విద్యార్థులకు జెమ్ డిక్షనరీలను అందజేశారు.

టీడీపీలోకి పలువురి చేరిక

రాజాం: నియోజకవర్గం పరిధిలోని వంగర మండలం అరసాడ గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన పలు కుటుంబాలు శ్యాంపురం టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరికి కోండ్రు మురళీమోహన్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కోండ్రు మాట్లాడుతూ నాలుగేళ్ల తొమ్మిది నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఎస్సీల సంక్షేమం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. టీడీపీ దళితులకు అండగా ఉండే ప్రయత్నం చేస్తుంటే వైసీపీ ప్రభుత్వం ఓర్వలేక పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి మోహన్‌రావు, బెజ్జిపురపు రవి తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో బొత్స చంద్రమౌళి, కందిస కళ్యాణి, రాగోలు తేజ, కందిస రాజేష్, దీపక్ దినేష్, సుధీర్, వరుణ్, హరీష్, మహేష్ తదితరులు చేరారు.

మునకలవలస నుంచి మరో 40 కుటుంబాలు

రేగిడి: మండలంలో చేరకల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికి తొమ్మిది పంచాయతీలకు చెందిన నేతలు, వందలాది కుటుంబాలు కోండ్రు ఆధ్వర్యంలో టీడీపీలో చేరగా, తాజాగా శుక్రవారం మునకలవలసకు చెందిన మరో 40 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ మేరకు రాజాం కోండ్రు క్యాంప్ కార్యాలయంలో వీరు పార్టీలో చేరినట్లు మండల టీడీపీ నేత దూబ ధర్మారావు స్థానిక విలేఖర్లుకు తెలిపారు. వారిలో లుకలాపు తవిటినాయుడు, లుకలాపు గురినాయుడు, బెజ్జి రామినాయుడు, అబోతుల దుర్గారావు, రఘుమండలి ఏకాదశి, వంజరాపు పోలినాయుడు, లుకలాపుకు చెందిన పలు కుటుంబాలకు చెందిన యువత, ముఖ్యప్రతినిధులకు కోండ్రు, తన అనుచరులు పచ్చ కండవాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికలతో మునకలవలసలో టీడీపీకి తిరుగులేని అధిక్యత వస్తుందని స్థానిక టీడీపీ నేతలు వెల్లడించారు.


రాజాం: పార్టీలో చేరిన వారితో కోండ్రు, పార్టీ నాయకులు

బాబు పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి

రామభద్రపురం, జనవరి 26: రాష్ట్రంలో మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని రొంపల్లి ఎంపీటీసీ, తెలుగుదేశం సీనియర్ నాయకుడు భవిరెడ్డి శంకరరావు తెలిపారు. రొంపల్లి గ్రామంలో శుక్రవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అనుభవం రాష్ట్రానికి ఎంతైనా అవసరమని అన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ స్థాయిని అట్టడుగుకు దిగజార్చే వ్యక్తి జగన్మోహన్‌రెడ్డని ఆరోపించారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ రాష్ట్ర ప్రజలను దోచకున్నారే తప్ప ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు 4సార్లు పెంచిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేదం అమలు చేస్తామని హామీ ఇచ్చి తుంగలోకి తొక్కారన్నారు. గ్రామాల్లో మద్యం బెల్టు షాపులు విరివిగా ఉన్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోయారు. ఈసారి జరగనున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపో తుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సాములోతు రామారావు, పువ్వల సత్యంనాయుడు, కెంగువ సూరి, భవిరెడ్డి చిన్నంనాయుడు, తాడ్డి రామకృష్ణ, ధాత్రాసు గంగరాజు, తాడ్డి రామ్మూర్తి, పువ్వల కూర్మినాయుడులు పాల్గొన్నారు.


రొంపల్లిలో బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

బీసీలకు చేసిన మేలేంటో చెప్పగలవా జగన్?

శృంగవరపుకోట రూరల్: రాష్ట్రంలో ఉన్న బీసీలకు ఏం మేలుచేశావో చెప్పగలవా జగన్ అంటూ విశాఖ బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిన విజయ్‌కుమార్, జిల్లా నాయకులకు జగదీశ్వరరావు, బంగారు రమేష్, డోకుల అచ్చెంనాయుడు తదితరులు ప్రశ్నించారు. శుక్రవారం మండలంలోని ధర్మవరం గ్రామంలో బీసీలకు వెనుదన్నుగా తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఈసైకోరెడ్డి రాష్ట్రంలో మూడుముక్కలాట ఆడుతున్నాడన్నారు. టీడీపీ ప్రభుత్వం బీసీల మేలుకోసం ఎన్నో పథకాలు చేపట్టి అమలుచేస్తే ఈ ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే అన్నీ రద్దుచేసి ఎన్నికల ముందు తాను బీసీలను ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పుకోవడం చూసి బీసీలు సిగ్గుపడుతున్నారని, ఇటువంటి వ్యాఖ్యలు మానుకోవాలన్నారు. తన సామాజిక వర్గంకు చెందిన సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి, మిదున్ రెడ్డిలకు రాష్ట్రంలో జిల్లాలు పంచిపెట్టి పెత్తనం వారి చేతుల్లో పెట్టారన్నారు. బీసీలకు చేసిన సామాజిక న్యాయం ఏంటో చెప్పాలన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

పార్వతీపురం టౌన్: బీఆర్ అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అంటూ సీఐటీయూ, పట్టణ పౌర సంక్షేమ సంఘం, ఐద్వా నాయకులు ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం స్థానిక వేమకోటివారి వీధిలో ఆయన విగ్రహం ముందు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ● సాలూరు: రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారిని ఎదురించాలని ఎస్‌ఎఫ్‌ఐ, సీఐటీయూ నాయకులు ఎం.శ్రీనివాస్, ఎన్.వై.నాయుడు అన్నారు. స్థానిక బంగారమ్మపేటలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ● పాలకొండ: భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావాల రమణారావు పేర్కొన్నారు. పట్టణంలోని ఏలాం జంక్షన్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు. విజయనగరం దాసన్నపేట: బహుజన్ సమాజ్‌వాద్ పార్టీ ఆ ధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళి అర్పించారు.


విజయనగరంలో.. పాలకొండలో..


పార్వతీపురంలో.. సాలూరులో..

ఎక్సైజ్ శాఖలో బదిలీలు

విశాఖపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మూడేళ్లకు పైబడి ఒకే జిల్లాలో పని చేస్తున్న ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్లను శుక్రవారం బదిలీ చేశారు. విశాఖపట్నం జోన్ (ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు) పరిధిలో 14 మందికి బదిలీలు అయ్యాయి. విశాఖ డిపో-2 పరిధిలో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఐఏ బేగమ్‌ను నెల్లిమర్ల డిపో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. అనకాపల్లి డిపోలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎస్.శ్రీనివా సరావును శ్రీకాకుళం డిస్టిలరీ వింగ్‌కు బదిలీ చేశారు. డిపో-2 పరిధిలోని జెర్రిపో తులపాలెంలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న పి.మురళీధర్‌ను పార్వతీపురం మన్యం జిల్లాకు రిటైల్ మానిటరింగ్ అధికారిగా, అనకాపల్లి జిల్లాలో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎం.ఇందుమతిని ఎచ్చెర్ల రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా, విశాఖపట్నం డిపో-1 పరిధిలోని వెల్లంకిలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస్‌ను విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా, నెల్లిమర్ల రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావును విశాఖపట్నం-2 డిపో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా, పార్వతీపురం మన్యం జిల్లా ఆఫీస్‌లో పనిచేస్తున్న సీహెచ్ చక్రవర్తిని విశాఖపట్నం రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా, శ్రీకాకుళంలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కె.సూర్యకుమారిని అనకాపల్లి రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్ పనిచేస్తున్న ఎస్‌వీ రమణమూర్తిని విశాఖపట్నం డిస్టిలరీ వింగ్‌కు, విజిలెన్స్ వింగ్‌లో పనిచేస్తున్న కేవైఎస్‌బీఆర్ కుమార్‌ను విశాఖపట్నం, విజయనగరం డిస్టిలరీ వింగ్‌కు, సంకిలి షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పిన్నింటి శ్రీనివాసరావును విశాఖపట్నం-1 డిపో పరిధిలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. కోటపాడులోని పీఎంకే డిస్టిలరీస్‌లో పనిచేస్తున్న డి.శేషుకుమారిని అనకాపల్లి డిపోకు, ఇచ్ఛాపురం సమీపాన పురుషోత్తపురం చెక్ పోస్టులో పనిచేస్తున్న కె.లక్ష్మిని ఎచ్చెర్ల డిపోకు, చిత్తూరు జిల్లా ఎంవీ డిస్టిలరీస్‌లో పనిచేస్తున్న కె.సునీతను శ్రీకాకుళం, విజయనగరం జిల్లా డిస్టిలరీ వింగ్‌కు బదిలీ చేశారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి

కావలెను
★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 7075656208
AJV_164648

ఆంధ్రజ్యోతి
అచిరకాలంలో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లలో ఏ నెంబరుకైనా ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.
ఫోన్ నెంబర్లు : ACM : 99854 11514
ACO : 99854 11533
Office : 08942 - 281995

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు:
9985411522, 9985479944, 9985406982, 9440567403, 9985489266

ఉత్తమ సేవలకు గుర్తింపు

● గణతంత్ర దినోత్సవం సందర్భంగా అధికారులకు ప్రశంసా పత్రాలు

విజయనగరం, కలెక్టరేట్: గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి శుక్రవారం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక, జేసీ మయూర అశోక్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 74 ప్రభుత్వ శాఖల నుంచి 384 మందికి అవార్డులు పంపిణీ చేశారు.



సుదర్శన్‌దొర, డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ యూనిట్ | ఎం సుధారాణి, ఈడీ, ఎస్సీ కార్పొరేషన్ | ఎస్ వెంకటేష్, జిల్లా అటవీ శాఖాధికారి | కె రాజ్‌కుమార్, సీఈవో, జడ్పీ | పి బాలాజీ, సీపీవో | విశ్వేశ్వరరావు, జేడీ, పశు సంవర్ధక శాఖ | లక్ష్మీనారాయణ, పథక సంచాలకుడు, ఏపీఎంఐపీ | ఎ.అప్పలనాయుడు, ప్రజారవాణాధికారి | కె.మధుసూదన రావు, డీఎస్‌వో, | కె మీనాకుమారి, డీఎం, సివిల్ సప్లయ్ కార్పొరేషన్



కలెక్టర్ నాగలక్ష్మి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఆర్డీవో సూర్యకళ



ఎ.కల్యాణ చక్రవర్తి, పీడీ, డీఆర్‌డీఏ | బి సుధాకరరావు, పీడీ, మెప్మా | జీఎస్ నిర్మలాదేవి, డీఎల్‌డీవో | ఎస్.భాస్కరరావు, జిల్లా వైద్యాధికారి | డి.రమేష్, డీపీఆర్‌వో | కె విజయరత్నం, ఎస్‌ఈ, ఆర్‌అండ్‌బీ | ఆర్‌ఎస్ కుమార్, జిల్లా ఖజానాధికారి | జీవీవీ జగదీష్, ఏడీ, విభిన్నప్రతిభావంతుల శాఖ | కె.దక్షిణామూర్తి, ఈఈ, పబ్లిక్ హెల్త్ | ఎం.లక్ష్మణరావు, ఎస్‌ఈ, ఏపీఈపీడీసీఎల్ | డీవీఎస్ ప్రకాష్, అగ్నిమాపక అధికారి | జీఎస్ఆర్ గుప్తా, ఎస్ఈ, పంచాయతీరాజ్ | దేవీ ప్రసాద్, ఏవో, కలెక్టరేట్



ప్రభాకరరావు, ఏవో, విజయనగరం ఆర్డీవో కార్యాలయం | బి రత్నకుమార్, తహసీల్దారు, తెర్లాం | ఆర్.శ్రీనివాసరావు, దిశా పోలీసు స్టేషన్ | డి వెంకటరావు, సీఐ, వన్‌టౌన్ | ఆర్ గోవిందరావు, డీఎస్పీ, విజయనగరం | హెచ్ ఉపేంద్ర, సీఐ, చీపురుపల్లి | మురళీ, సీఐ, డీసీఆర్‌బీ | కె.కిరణ్‌కుమార్ నాయుడు, ఎస్ఐ, చీపురుపల్లి | రవిశంకర్, ఎంవీఐ | ఎన్ రమేష్, ఆర్‌టీవో, విజయనగరం | శ్రావ్య, ఏఎంవీఐ, విజయనగరం | మంగవేణి, సీఐ, పీటీసీ



ఎం.శంకరరావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, విజయనగరం | వైపీ రమణ, ఉప సంచాలకుడు, పశు సంవర్ధక శాఖ | సావిత్రి, ఏపీడీ, డీఆర్‌డీఏ | ఎంఎస్ఎస్ రోజా, మేనేజర్, డీఆర్‌డీఏ | ఎం జయశ్రీ, డీపీఎం | డి.రవికుమార్, డీపీఎం | ఈశ్వరరావు, సహాయక రిజిస్ట్రార్, సహకార శాఖ | కె శైలజ, ఉద్యానసహాయ సంచాలకులు | శశికళ, పరిశ్రమల ప్రోత్సాహక అధికారి | విజయ సుబ్రహ్మణ్యం, రీజనల్ మేనేజర్, ఎస్‌బీఐ | పి త్రినాథ్‌రావు, ఈఈ, ఏపీఈపీడీసీఎల్ | వినోద్, ఆర్ఐ, నగరపాలక సంస్థ, విజయనగరం

ఉచిత శిక్షణకు 29న ఎంపికలు

చీపురుపల్లి: నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు ఈనెల 29న ఎంపిక కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో జి.గిరిబాల, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జేఆర్‌పీ భారతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఎంపిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న మండల సమాఖ్య భవనంలో జరుగుతుందన్నారు. బీఎస్సీ(కెమిస్ట్రీ), బీటెక్, ఐటీఐ, డిగ్రీ విద్యార్హతలు గల వారు ఈ ఎంపికకు హాజరు కావచ్చునన్నారు. విజయనగరం మహిళా ప్రాంగణంలో జరగనున్న ఉచిత శిక్షణకు ఎంపికైన వారికి భోజనం, వసతి కల్పించనున్నట్టు తెలిపారు. పూర్తి వివరాల కోసం 6304079474, 8106030092 నంబర్లకు సంప్రదించాలని వారు సూచించారు.

గణతంత్ర దినోత్సవం రోజున మద్యం అమ్మకాలు

నెలిమర్ల: గణతంత్ర దినోత్సవం రోజున కూడా మండలంలోని సతివాడ ప్రభుత్వ వైన్‌షాప్ నుంచి అక్రమంగా బెల్ట్‌షాపులకు మద్యం సరఫరా సాగింది. సతివాడ గ్రామంలో ప్రభుత్వ వైన్‌షాప్ సమీపంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఒక వ్యక్తి వద్ద 100 మద్యంసీసాలను నెలిమర్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారం రోజుల క్రితం ఇదే షాప్ ద్వారా వల్లూరు గ్రామానికి చెందిన వలంటీర్ 200 సీసాలు పట్టుకొని వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే.

కళాను కలిసిన పలువురు నాయకులు

రాజాం: టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావును ఆయన క్యాంపు కార్యాయలంలో శుక్రవారం రాత్రి పలువురు పార్టీ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంతకవిటి వంగర, రేగిడి, రాజాం నాయకులు వచ్చి నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితిపై చర్చించారు. అభ్యర్థి ఎవరైనా అందరం కలిసికట్టుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని పార్టీ రాష్ట్ర నాయకులు కొళ్ల అప్పలనాయుడు, కిమిడి రామకృష్ణంనాయుడు, స్థానిక నాయకులు పైల వెంకటరమణ, బెజ్జిపురపు త్రినాథరావు, టంకాల వెంకటేషంతో పాటు మరో 40 మంది వరకు కలిసి మాట్లాడారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కళా వెంకటరావు సూచించారు.

టీడీపీ మీడియా ఇన్‌చార్జిగా మౌళివర్మ



నెల్లిమర్ల: సవరివిల్లికి చెందిన శిరపూరి మౌళి వర్మకు టీడీపీ నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జిగా అధిష్ఠానం నియమించింది. గత పదేళ్లుగా టీడీపీ క్రియాశీల కార్యకర్తగా వర్మ కొనసాగుతున్నారు. ఆయన తండ్రి రెండున్నర దశాబ్దాలుగా పార్టీకి సేవలు అందిస్తున్నారు

మద్యం సీసాలు స్వాధీనం

రేగిడి: వెంకమ్మపేట గ్రామంలో రాజాం ఎస్‌ఈబీ శాఖ నిర్వహించిన దాడుల్లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న బెవర అప్పయ్యమ్మ నుంచి 52 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ శ్రీధర్ తెలిపారు. నిందితురాలిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ దాడిలో ఎస్‌ఈబీ ఎస్ఐ లు ఎస్.చంద్రశేఖర్, ఎం.శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

బొబ్బిలి: స్థానిక మిలటరీ కాలనీ సమీపంలో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతుండగా ఐదుగురు పట్టుబడినట్లు సీఐ మలిరెడ్డి నాగేశ్వ రరావు తెలిపారు. సమాచారం తెలియగానే ఏఎస్ఐ జి.భాస్కరరావు ఇతర సిబ్బంది వెళ్లి పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురి నిందితులను అదుపులోకి తీసుకున్నారని, వారి నుంచి రూ.49,990ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

సారా స్థావరాలపై దాడులు


సీతంపేట: మండ సచివాలయం పరిధిలో సారా తయారవుతుందనే సమాచా రంతో స్పెషల్ బ్రాంచి పోలీసులు శుక్రవారం బుడగరాయి సమీపంలో తనిఖీలు నిర్వ హించారు. సారా తయారీకి అవసరమైన బెల్లం ఊటలను 200 లీటర్లు ధ్వంసం చేయగా, రవాణాకు సిద్ధంగా ఉంచిన మరో 20 లీటర్లను కూడా ధ్వంసం చేశామన్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ దాడుల్లో స్పెషల్ బ్రాంచి హెడ్ కానిస్టేబుల్ సింహాచలం, స్టేషన్ రైటర్ త్రినాధరావు, వైకుంఠరావు పాల్గొన్నారు.

టీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణ

మెరకముడిదాం: మెరకముడిదాంలో టీడీపీ ఇంటిగ్రే టెడ్ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జిలు తాడ్డి సన్యాసి నాయు డు, కెంగువ ధనుంజయ్ ఆధ్వర్యంలో ఓ టీడీపీ బూత్ ఇంచార్జిలకు ఓటర్ వెరిఫికేషన్, భవిష్యత్‌కు గ్యారెంటీ, కుటుంబ సాధికార సారథులపై శిక్షణ ఇచ్చారు. కార్యక్ర మంలో మండల రమణరావు, పిన్నింటి సన్యాసినాయుడు, రెడ్డి వరం, కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌తో తేనేటి విందుకు కరిష్మా

కొమరాడ: స్థానిక జూనియర్ కళా శాలలో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత చదువులు చదువు తున్న బోటు కరిష్మాకు శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఏర్పాటు చేసిన తేనేటి విందుకు ఎంపికైనట్లు కళాశా ల ప్రిన్సిపాల్ తెలిపారు. కరిష్మా ఎంపిక పట్ల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.



గవర్నర్ అబ్దుల్ నజర్‌తో కరిష్మా

సైకో పాలనకు స్వస్తి చెప్పే సమయమిదే

● మాజీ మంత్రి కోండ్రు

రాజాం: వైసీపీ పాలనకు స్వస్తి చెప్పే సమయం ఆసన్నమైందని... త్వరలో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోండ్రు మురళీమోహన్ అన్నారు. శుక్రవారం రాత్రి సారధి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యలో 2018 నాటికి 3వ స్థానంలో ఉంటే.. వైసీపీ ప్రభుత్వంలో 19వ స్థానానికి పడిపోయిందన్నారు. సీఎం జగన్ విధానాలతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ రావట్లేదన్నారు. రాష్ట్రాన్ని దిగజార్చిన ఘనత సీఎంకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నంది సూర్యప్రకాష్‌రావు, పొట్నూ చిట్టిబాబు, దుప్పలపూడి శ్రీనువాసరావు, పూడి శ్రీను, గేదెల బాలమురళి, టంకాల కన్నంనాయుడు, అడపా శ్రీను, గౌరినాయుడు, గురవాన నారాయణరావు, కొల్లి రామారావు, చీడి రాంబాబు, అగ్గి రాముడు, సత్యంనాయుడు, మరపి జగన్మోహన్‌రావు, శాసపు రాజేష్ కుమార్, ఉత్తర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ముఖ్యమంత్రికి ఓటమి భయం'

చీపురుపల్లి: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని... దాని వల్లనే నైరాశ్యపు మాటలు ఆయన నోటి వెంట వస్తున్నాయని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. దళితులకు ఉపయోగపడే బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని రద్దు చేయాల్సిందిగా జగన్మోహన్‌రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించడాన్ని నాగార్జున తీవ్రంగా తప్పుబట్టారు. రూ.4కోట్ల ప్రజాధనంతో ఇండియా టుడేలో కార్యక్రమం చేయడం సిగ్గు చేటన్నారు. విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి దన్నాన రామచంద్రుడు, ప్రధాన కార్యదర్శి మహంతి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో కాంస్య పతకం

బొబ్బిలి: బొబ్బిలికి చెందిన రెడ్డి శృతికీర్తన రాష్ట్ర స్థాయి ఉమెన్ తైక్వాండో పోటీల్లో కాంస్య పతకం సాధించినట్లు కోచ్ సుధాకర్ యాదవ్ తెలిపారు. ఈ నెల 20, 21 తేదీలలో నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆమె పతకం సాధించిందన్నారు. శుక్రవారం సాయంత్రం డీఎస్‌పీ శ్రీధర్ ఆమెను అభినందించినట్లు తెలిపారు.

కంబాల ఇంట్లో రాజాం సమావేశం

● కొంతమంది నాయకుల్లో అసంతృప్తి

రాజాం రూరల్: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భీమిలి పర్యటన నేపథ్యంలో రాజాం నియోజకవర్గ స్థాయి నాయకుల సమావేశం నిర్వహణపై వైసీపీ శ్రేణుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులును పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా.. డాక్టర్ రాజేష్‌ను రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమిస్తూ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో డా.రాజేష్ పాలకొండ రోడ్డులో తన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించి అక్కడి నుంచే పార్టీ కార్యకలాపాలను కొనసాగిస్తూ వస్తున్నారు. శుక్రవారం రాజేష్ కార్యాలయంలో కాకుండా.. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు ఇంట్లో నిర్వహించడం, ఇన్‌చార్జి డా.రాజేష్‌తో సహా అందరూ అక్కడికే రావాలని స్పష్టం చేయడం కొందరికి మింగుడు పడలేదు. కొంతమంది హాజరై... విమర్శలు గుప్పించడం ప్రారంభించారు. కంబాల జోగులు రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగిన కాలంలో నాలుగు మండలాలకు చెందిన కొంతమంది నాయకులు ఆయన ఇంటికి వెళ్లకుండా ముఖం చాటేసేవారు. డా.రాజేష్‌కు నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన తర్వాత చాలామంది నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యకలాపాలలో పాల్గొంటున్నారు. దాదాపుగా ఆ వర్గం అంతా కంబాల ఇంటికి వెళ్లేందుకు ఇబ్బంది పడే పరిస్థితి నెలకొందని... గత్యంతరం లేక వెళ్లామని పార్టీ నాయకులు కొంతమంది ఆంధ్రజ్యోతికి ఫోన్‌లో తెలిపారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ సారథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన సమావేశం నిర్వహించారు.

మాజీ మంత్రి కోళ్ల అప్పలనాయుడు సతీమణి మృతి

లక్కవరపుకోట: టీడీపీ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ మంత్రి కోళ్ల అప్పలనాయుడు భార్య పైడితల్లమ్మ (90) శుక్రవారం కన్నుమూశారు. ఆమె గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం కన్నుమూసినట్లు మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఆమెకు అయిదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇందులో ఒక కుమార్తె కూతురు ప్రస్తుతం ఎస్.కోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేగా కొనసా గుతున్న కోళ్ల లలితకుమారి. ఆమె భర్త కోళ్ల రాంప్రసాద్ టీడీపీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శిగా కొనసాగుతున్నారు. నియోజవకర్గ నేతలు కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి పైడితల్లమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

క్లుప్తంగా..

ఖేలో ఇండియా పోటీల్లో నీరజకు పతకం



కోచ్ రాముతో నీరజ

నెల్లిమర్ల: చెన్నైలో జరుగుతున్న ఖేలో ఇండియా వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో కొండవెలగాడకు చెందిన క్రీడాకారిణి బాలి నీరజ 40 కిలోల కేటగిరీలో కాంస్య పతకం సాధించింది. కోచ్, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి చల్లా రాము శుక్రవారం ఈ విషయం తెలిపారు. నీరజను అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు బెల్లాన లక్ష్మీ నాగేంద్ర, కార్యదర్శి రాము, రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి ధింసాబాబు, బి.వెంకటరామయ్య అభినందించారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

రాజాం రూరల్: కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని సిటు జిల్లా కార్యదర్శి రామ్మూర్తినాయుడు పిలుపునిచ్చారు. ప్రచారపర్వంలో భాగంగాశుక్రవారం రాజాంలో బైక్‌ర్యాలీని ఆయన ప్రారంభించారు. దేశంలోని సకల సంపదను ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు దారపోస్తున్నార ని విమర్శించారు. గతంలో భాజపా ఇచ్చిన డిమాండ్లను వెంటనే పరిష్కరించా లని రామ్మూర్తినాయుడు డిమాండ్ చేశారు.

కేంద్ర విధానాలకు నిరసనగా ధర్నా

బొబ్బిలి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను నిరసనగా శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ కూడలిలో ప్రజాసంఘాలు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా రైతు సంఘం, సీఐటీయూ, ఇఫ్టూ, ఏఐటీయూసీ నాయకులు శంకరరావు, మునకాల శ్రీనివాసరావు, తాళ్లపూడి అప్పారావు, రామ్మూర్తి తదితరులు మాట్లాడుతూ వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా, ఖనిజ, సంపదలను ఆదానీ, అంబానీ వంటి బడా కంపెనీలకు కట్టబెడుతున్నారన్నారు. పదేళ్లలో 1.50 లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి గోపాలం, పిల్లా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



బొబ్బిలి ఎన్టీఆర్ కూడలిలో ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు



రాజాం రూరల్: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొండ డాబా వ్యాకులమాత ఉత్సవాలు ప్రారంభం

కొత్తవలస: మండలంలోని కొండడాబా వ్యాకులమాత పుణ్యక్షేత్రం యాత్ర మహోత్సవాలు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య గురువు అయిన వైవీ రమేష్ పతాకావిష్కరణ చేసి ప్రార్థనలును మొదలుపెట్టారు. సుమారు వారం రోజులుపాటు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో వచ్చే మొదటి ఆదివారం వ్యాకుల మాతర జాతరను వైభవంగా నిర్వహిస్తారు. నాలుగో తేదీ వరకు వ్యాకుల మాత ఆలయంలో వివిద ప్రాంతాల నుంచి వచ్చే మత గురువులతో సాయంత్రం వేళ ఆధ్యాత్మిక ప్రసంగాలను నిర్వహిస్తుంటారు. అందులో భాగంగానే శుక్రవారం సాయంత్రం మతుగురువులు ప్రభాకర్, వేళాంగిణి, బోజయ్య గార్లతో ప్రార్థనా ప్రసంగాలను నిర్వహించారు.

వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం

విజయనగరం రూరల్: ప్రగతి వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. క్లబ్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షుడిగా దాలేపు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నీలాపు అప్పలరాజు రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పి.అయ్యప్పనాయుడు, కోశాధికారిగా నూరంపల్లి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఎల్.కృష్ణ, జాలీవాకర్‌గా జోగిరాజు ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నాలి గంగరాజు, ఎస్.నూరిబాబురెడ్డి, జి.అప్పలరాజు, పి.రామారావు, పి.సన్నిబాబు, ఎం.సన్యాసిరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా దున్న నూరిబాబు, కొప్పు పైడిరాజు తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కర్రోతు సత్యం, ఎర్రినాయుడు, రాజు, బి.అప్పన్నరెడ్డి, బి.రమేష్, శోభ, సోనీ శ్రీను, కె.బంగార్రాజు, ఆర్.సురేష్ పాల్గొన్నారు.







